మీ కమీషన్ల కోసం మమ్మల్ని బలిచేస్తరా?

హైదారాబాద్ సిటీబ్యూరో/చిక్కడపల్లి, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ): మూసీ సుందరీకరణ పేరిట మీ కమీషన్ల కోసం మమ్మల్ని బలిపెడ్తరా అంటూ పలువురు మహిళలు సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. సుమారు 50 మంది మహిళలు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద బుధవారం ర్యాలీ తీశారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ సుందరీకరణ అంటూ ప్రశ్నించారు. మా ఇండ్లు కూల్చితే, కుటుంబంతో సహా మీ ఇంటి కొచ్చి ఉంటామని పలువురు హెచ్చరించారు. కూల్చివేతలు ఆపకపోతే.. పెద్ద ఉద్యమాన్ని చేపడుతామని స్పష్టంచేశారు. తమ ఇండ్లపై అధికారులు వేసిన ఆర్‌బీ-ఎక్స్ మార్క్‌ను తొలిగించాలని డిమాండ్ చేశారు. ఆంతుకు ముందు బీడీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలు పాల్గొని వారి కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ర్యాలీలో బ్యానర్లు ప్రదర్శిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

'కూల్చివేతలు ఆపాలి'

డీబీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ శంకర్ మాట్లాడుతూ మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇండ్ల కూల్చివేతను ఆపాలని డిమాండ్ చేశారు. గతంలోనే వీటికి ప్రభుత్వం అనుమతిని చ్చిందని, కరెంట్, నల్లా కనెక్షన్లు ఇచ్చిన తర్వాత కూలగొట్టడం సరికాదంటూ అభిప్రాయపడ్డారు. సామాజిక కార్యకర్త ఆర్ వెంకట్‌రెడ్డి, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్ మా ట్లాడారు. తెలంగాణ క్రాంతిదళ్ నాయకులు పృథ్వీరాజ్, పీవోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, రఘునందన్, జాన్, హర్ష చైతన్య పురి, జేఏసీ కన్వీనర్ నర్సింహ, ప్రసాద్, పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

మా బతుకులు మారితే అభివృద్ధే కదా!

చెత్త ఏరుకుంటే గానీ పూటగడవని బతుకులు మావి. మూసీ సుందరీకరణ చేస్తే మొదటగా మా బతుకులే కదా మారాల్సింది. మమ్మల్ని ఇక్కడి నుంచి తరలిస్తమంటున్నరు. వారికి నచ్చిన చోటుకు వెళ్లాలంటున్నరు. ఇన్నేండ్లు ఇక్కడి ఇల్లుతో పేగుబంధం ఉంది. మమ్మల్ని ఇలా ఇబ్బంది పెట్టి సర్కారోళ్లు పండుగ చేసుకుంటున్నరు. ఇది న్యాయం ఎట్లయితది? సీఎం సారే ఇట్ల చేస్త ఎవ్వరికి చెప్పుకోవాలె..

–చిట్టమ్మ, పారిశుద్ధ్య కార్మికురాలు

తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, వాణీదేవి, ఎమ్మెల్యేలు డీ సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, బీఆర్ఎస్ నేతలు కార్తీక్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

వసూళ్ల కోసమే హైడ్రా!

మొదటిపేజీ తరువాయి...

విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రాజెక్ట్ విషయంలో భయానక వాతావరణాన్ని సృష్టించారని అన్నారు. మూసీకి సంబంధించి వందశాతం మురుగునీటి శుద్ధి ప్లాంట్లను తాము రూ.4 వేల కోట్లతో నిర్మించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలోనే మూసీ శుద్ధి చేశామని, నల్లగొండ జిల్లాకు శుద్ధిచేసిన నీళ్లే వెళ్తాయని, కొత్తగా ఖర్చు చేయాల్సిన పనిలేదని తెలిపారు. ఐదారు దశాబ్దాల్లో చేయలేని పనులను కేసీఆర్ హయాంలో పదేండ్లలోనే చేశామని చెప్పారు.

గరిబోళ్లకు అన్యాయం జరగవద్దనే..

కొండపోచమ్మ సాగర్ నుంచి గండిపేట్‌కు నీళ్లు తెచ్చేందుకు 1100 కోట్లు ఖర్చు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయించిందని కేటీఆర్ గుర్తుచేశారు. నల్లగొండకు మంచినీళ్లిచ్చే ఏర్పాట్లు తామే చేశామని, నల్లగొండకు నీళ్లిచ్చే ఇష్టం లేదా అని సీఎం ఆరోపించాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. గతంలోనే మూసీ సుందరీకరణకు సుధీర్ రెడ్డి చైర్మన్‌గా ప్రయత్నం చేశామని, కానీ గరీబోళ్లకు అన్యాయం జరుగుతదంటే ఆ ప్రాజెక్ట్ వద్దని కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. మానవీయ ముఖ్యమంత్రి ఉంటే నిర్ణయాలు ఆ విధంగా ఉంటాయని చెప్పారు. మూసీ సుందరీకరణ తాము కూడా చేశామని, ఒక్క పేదోడి కడుపు కూడా కొట్టలేదని తెలిపారు. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఎందుకో చెప్పాలని ప్రశ్నించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉన్న రాజీవ్‌నగర్ బస్తీలో 20వేల కుటుంబాలున్నాయని, 1980లో వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి ఇటీవల మీడియా సమావేశంలో ఆ బస్తీలోని చెరువు ఆక్రమణకు గురైందని ప్రజెంటేషన్ ఇచ్చారని, నాడు పట్టాలిచ్చింది కాంగ్రె స్ కాదా? అని గుర్తుచేశారు. 'గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పునకు ఇప్పుడు పేదలను బలి చేస్తారా? మీరే పట్టాలిచ్చి మీరే కూలగొడుతారా?' అంటూ నిలదీశారు.

రేవంత్‌రెడ్డిది బీజేపా.. కాంగ్రెస్సా?

దేశ రక్షణ గురించి బీజేపీ నాయకుల కంటే రేవంత్‌రెడ్డే ఎక్కువగా మాట్లాడుతున్నారని, ఆయన ప్రసంగం చూస్తుంటే కాంగ్రెస్‌లో ఉన్నారా?, బీజేపీలో ఉన్నారా? అన్న అనుమానం కలిగిందని కేటీఆర్ దెప్పిపొడిచారు. దేశరక్షణ గురించి ఉన్నట్టుండి రేవంత్‌రెడ్డికి ప్రేమ పుట్టకొచ్చిందని ఎద్దేవాచేశారు. దేశరక్షణకు బీఆర్ఎస్ కట్టుబడి ఉన్నదని స్పష్టంచేశారు. మూసీ పుట్టే దగ్గర 12 లక్షల చెట్లు నరికివేసి, 2,900 ఎకరాలు ధారాదత్తం చేసి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గంగానది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల మేర ఎకో సెన్సిటివ్ జోన్ ఉన్నదని, మరి మూసీకి కనీసం 10 కిలోమీటర్ల ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? అని ప్రశ్నించారు. తామే కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లై ఓవర్లు కట్టాలని అనుకున్నామని, పర్యావరణం దెబ్బతింటుందంటే ఆ ప్రతిపాదనలను విరమించుకున్నామని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి ప్రధాని మోదీని ఒక్కమాట అనాలంటే దడ అని, అందుకే కేంద్ర బడ్జెట్‌లో మనకు అన్యాయం జరిగినా అసెంబ్లీలో ఒక్కమాట మాట్లాడలేదని కేటీఆర్ ఎద్దేవాచేశారు.

తాము నిర్మించిన అన్ని ఎస్టీపీలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన నాలాల అభివృద్ధి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని గుర్తుచేశారు.

ప్రజల పక్షాన న్యాయపోరాటం

హైడ్రా బాధిత ప్రాంతాలను కూడా సందర్శిస్తామని, హైడ్రా పేరుతో ప్రభుత్వం భయపెడుతున్న అన్నిప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తామని కేటీఆర్ తెలిపారు. చట్టాన్ని ప్రభుత్వం గౌరవించకపోతే తాము న్యాయపరంగా ప్రజల పక్షాన పోరాడుతామని ప్రకటించారు. దాదాపు 440 మంది వచ్చి అండగా ఉండాలని బీఆర్ఎస్ లీగల్ సెల్‌ను కోరారని, తమ పార్టీ లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తామని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రజలనే కబ్జాదారులు అంటున్న ప్రభుత్వ విధానాన్ని ఎండగడతామని హెచ్చరించారు. హైడ్రాతో భయానక వాతావరణం నెలకొన్నదని, మొన్న హైడ్రా కారణంగానే కాంగ్రెస్, ఎంఐ ఎం నాయకులు కొట్టుకున్నారని చెప్పారు. తమకు అప్పు పుట్టడం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అంటున్నారని, సీఎం, ఆర్థికమంత్రే దివాళాకోరు మాటలు మాట్లాడితే అప్పులెలా పుడతాయని కేటీఆర్ ప్రశ్నించారు.

> మేమే రాడార్ జీవో ఇచ్చామని అంటున్నవ్.. మరి మేం చేసిన పనులన్నీ చేస్తున్నవా? రైతుబంధు, 24గంటల కరెంట్, పింఛన్లు, పాలమూరు ఎత్తిపోతల పథకం మేం చేసినం.. మరి నువ్వు వాటిని కొనసాగిస్తున్నవా? -కేటీఆర్

'నిర్మాణం కాదు విధ్వంసం చేస్తామంటే ఇలాంటి పరిస్థితే ఉంటుంది' అని ఎద్దేవా చేశారు.

మూసీ ప్రజల మధ్యకు రండి

'మా ఫాంహౌస్‌లు చట్టవిరుద్ధంగా ఉంటే కూలగొట్టండి.. మా ఫాంహౌస్‌లు కూలగొడితే నీకు రాక్షసానందం కలుగుతుందంటే కూలగొట్టొచ్చు. కానీ పేద ప్రజల జోలికి మాత్రం వెళ్లొద్దు' అంటూ కేటీఆర్ హెచ్చరించారు. 'అఖిలపక్షం కాదు మూసీ పరీవాహక ప్రాంతానికి రండి' అంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు. మూసీ పరీవాహక ప్రజల మధ్యకు వచ్చి ఏం చేయబోతున్నారో చెప్పాలని, తాము కూడా మీడి యా సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.

వేటికీ డబ్బుల్లేవు కానీ..

'స్కూళ్లలో చాక్‌పీస్‌లకు పైసల్లేవ్, దవాఖానల్లో మందుల్లేవ్, గురుకులాల అద్దె కట్టేందుకు డబ్బుల్లేవ్, తులం బంగారమిచ్చేందుకు పైసల్లేవ్, రుణమాఫీ, రైతుబంధుకు పైసల్లేవ్.. పింఛన్లకు డబ్బుల్లేవ్.. కానీ మూసీకి 1.50 లక్షల కోట్లు ఎక్కడివి?' అని కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వం ఖమ్మం ప్రజలకు వరద సాయం పైసా ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 2వేల కోట్లను చెల్లించామని, ప్రభుత్వమనేది కంటిన్యూ ప్రాసెస్ అని చెప్పారు. గత ప్రభుత్వ బకాయిలు చెల్లించాలని, 650 కోట్లు ఇస్తే సరిపోతుందని కాలేజీ యాజమాన్యాలు చెప్తున్నాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తే దాదాపు 11.50 లక్షల మందికి మేలు జరుగుతుందని, గత ప్రభుత్వాలు బకాయిలు పెడితే ప్రస్తుత ప్రభుత్వాలు కట్టాల్సిందేనని చెప్పారు.

80వేల కోట్లు ఏమైనయ్?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 10 నెలల్లో 80 వేల కోట్లు అప్పుచేశారని, రాష్ట్రంలో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, మరి అంత డబ్బు ఎక్కడికి పోయిందని కేటీఆర్ నిలదీశారు. 'మన రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్.. మనం అన్నీ కట్టిన తర్వాత కూడా మిగులు ఉందని బడ్జెట్ ప్రసంగంలో భట్టి చెప్పారు.. మరి ఎందుకు ఇప్పుడు ఇంతపెద్ద ఎత్తున అప్పు చేశారు?' అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో సృష్టిస్తున్న భయానక వాతావరణం నుంచి ప్రజలను రక్షించేందుకు బీఆర్ఎస్ కదులుతున్నదని, ఇందుకు సంబంధించి త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఒక మంత్రి మాట్లాడే మాట ఇంకో మంత్రికి తెలియదని, వాళ్ల శాఖలకు సం బంధం లేని అంశాలపై మాట్లాడుతున్నారని ఎద్దేవాచేశారు. సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు డీ సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, వాణీదేవి, బీఆర్ఎస్ నేతలు పీ కార్తీక్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

> జనావాసాలు లేని చోట పెట్టాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలో ఎందుకు పెట్టినట్టు? మూసీని పురిట్లోనే ఆగంచేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరు నమ్ముతరు? 2017లో రాడార్ కోసం మేం జీవో ఇచ్చినా పర్యావరణం దెబ్బ తింటుందంటే దాన్ని తొక్కిపెట్టినం. -కేటీఆర్

> పేదలకు దిక్కెవరు లేరన్నట్టు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తానంటే బీఆర్ఎస్ ఊరుకోదు. హైదరాబాద్‌లోని పేదలకు, బస్తీవాసులకు రక్షణ కవచంలా ఉంటది. ప్రజలకు భరోసా ఇచ్చేందుకు మా నాయకుల మంతా కలసికట్టుగా కదులుతం. రేవంత్‌రెడ్డి పంపే బుల్డోజర్లకు అడ్డుగా నిలబడుతం.
-కేటీఆర్

లోకం పోకడ

ఒకప్పుడు హైదరాబాద్‌లోనే సముద్రం ఉండేది సార్.. సముద్రాన్ని కబ్జాచేసి కట్టిన ఇండ్లు ఇవి.. అన్నిటినీ కూల్చి పారేస్తే సరి!

వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	39.0°c	23.2°c
నిజామాబాద్	35.2°c	25.1°c
మెదక్	34.9°c	22.0°c
రంగారెడ్డి	33.8°c	20.8°c
ఖమ్మం	33.0°c	24.0°c
కరీంనగర్	32.0°c	25.0°c
వరంగల్	32.0°c	25.0°c
హైదరాబాద్	30.8°c	23.3°c
మహబూబ్‌నగర్	30.5°c	22.4°c
నల్లగొండ	29.4°c	23.0°c

హైడ్రాకు అధికారాలు కల్పిస్తూ జీవో జారీ

జీవోలో పేర్కొనని మరో 27 మున్సిపాలిటీల్లోనూ హైడ్రా?

జీహెచ్‌ఎంసీతోపాటు ఓఆర్ఆర్ వరకూ మా పరిధే

హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. జీహెచ్ ఎంసీ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీలు, వాటర్‌బాడీలు, పబ్లిక్ స్థలాలు, పార్కులు తదితర ప్రభుత్వ, జీహెచ్ఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా రక్షించడానికి హైడ్రాకు అధికారం కల్పించింది. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374(బీ)ని హైడ్రా అధికారాలుగా చేరుస్తూ ఇటీవల గవర్నర్ ఇచ్చిన ఆర్డినెన్స్‌కు పొడిగింపుగా ఈ గెజిట్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఆస్తుల పరిరక్షణకు సంబంధించి హైడ్రా కసరత్తు మొదలుపెట్టింది. ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసీలో ఉన్న ప్రభుత్వ ఆస్తులు, వాటి వివరాలు సేకరించడంతోపాటు ఇరిగేషన్, హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల వివరాలను సేకరిస్తున్నది. ఈ విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీఏ వద్ద ఉన్న లెక్కల్లో తేడాలు ఉండటంతో సర్వే ఆఫ్ ఇండియా నుంచి గ్రేటర్ హైదరాబాద్‌లో ఉన్న చెరువుల, కుంటల వివరాలు తెప్పించుకుంటున్నది. జీవోపై కమిషనర్ రంగనాథ్ స్పందిస్తూ, హైడ్రాకు విశేష అధికారాలు వచ్చాయని, ఇకపై అక్రమ నిర్మాణాల కూల్చివేతకు నోటీసులిస్తుందని తెలిపారు. అదేవిధంగా అనధికారిక భవనాలను సీజ్ చేసే అధికారం కూడా హైడ్రాకు ఉన్నదని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా నోటీసులు జారీ చేస్తుందని పేర్కొన్నారు.

కమిషనర్ హైడ్రా పరిధి పెంచుకుంటున్నారా?

హైడ్రా అదికారాలపై జీవో విడుదలైన తర్వాత హైడ్రా కమిషనర్ రంగనాథ్ వాట్సాప్ గ్రూప్‌లో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. హైడ్రా పరిధి జీహెచ్ఎంసీ వరకే ఉంటుందా? అని హైడ్రా అఫీషియల్ వాట్సప్ గ్రూపులో అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ... జీహెచ్ ఎంసీ పరిధిలో ఉన్న ఆస్తులతోపాటు ఓఆర్ఆర్ లోపల వరకు హైడ్రా పరిధి విస్తరించి ఉంటుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో జీహెచ్ఎంసీ యాక్ట్‌ను అమలు చేయడంతోపాటు ఓఆర్ఆర్ లోపల హైడ్రా పరిధిలో ఉన్న 27 మున్సిపాలిటీల్లో మున్సిపల్ యాక్ట్‌ను అమలుచేస్తామని వెల్లడించారు. జీవో విడుదలైన వెంటనే కమిషనర్ స్పందించిన తీరు, ఆయన చెప్పిన అంశాలపై చర్చ జరుగుతున్నది.

ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్

హైదరాబాద్, అక్టోబరు 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రెరా అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం క్రిష్ణా హాస్టల్‌ను కేటాయించింది. ఇక్కడి నుంచి అప్పిలేట్ ట్రిబ్యునల్ కార్యకలాపాలు సాగనున్నాయి. ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. బుధవారం అప్పిలేట్ ట్రిబ్యునల్ సమావేశం చైర్‌పర్సన్ జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ట్రిబ్యునల్ సభ్యులు ప్రదీప్ కుమార్‌రెడ్డి, చిత్రారామచంద్రన్, రెరా చైర్మన్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు. రెరా ఇచ్చిన తీర్పులపై వచ్చిన అప్పీల్స్‌పై విచారణ ప్రారంభిస్తామని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

మూసీకి మరణశాసనమే

- రాడార్ కేంద్రంతో ఆదిలోనే నది అంతం
- అంతరించిపోనున్న జీవజాతులు
- పర్యావరణవేత్తల సూచనతో వెనక్కి తగ్గిన బీఆర్ఎస్ ప్రభుత్వం

అనంతగిరి అడవిలో మూసీ పుట్టింది ఇక్కడే..

వికారాబాద్, అక్టోబర్ 16, (నమస్తే తెలంగాణ): దామగుండం అడవుల్లో ఏర్పాటు చేస్తున్న వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రంతో మూసీ నది ప్రమాదంలో పడనున్నది. రాడార్ కేంద్రం మూసీ నదికి మారణశాసనంగా మారుతుందని, ఆదిలోనే ఆ నది అంతమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూసీ నది జన్మస్థానం వికారాబాద్‌లోని అనంతగిరి. అక్కడ ఆ నదికి రెండు వైపులా అడవులుంటాయి. ఒకవైపు దామగుండం, మరోవైపు అనంతగిరి అడవులుంటాయి. వాటిలోని నీటి ఊటలు, చిన్న చిన్న నీటి పాయల సమూహంతోనే నదిగా మూసీ రూపాంతరం చెందుతుంది. రాడార్ కేంద్రం ఏర్పాటుతో అక్కడ నీటి ఊటలు మాయమవుతాయని, భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోతాయని, ఫలితంగా మూసీకి నీళ్లు రాక ఆ నది మనుగడే ప్రమాదంలో పడుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. దామగుండం అడవుల్లో రాడార్ కేంద్రం ఏర్పాటుకు 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వమే భూములను ఇచ్చినట్టు సీఎం రేవంత్‌రెడ్డి చెప్తున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదు. అప్పట్లో భూములను కేటాయిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ రాడార్ కేంద్రం వల్ల నష్టం వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు చెప్పడంతో పదేండ్లపాటు ఆ భూములను అప్పగించకుండా పెండింగ్‌లో పెట్టింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఒత్తిడి చేసినప్పటికీ ఆ భూములను అప్పగించే ప్రసక్తే లేదని కేసీఆర్ ప్రభుత్వం తేల్చిచెప్పింది. రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం మూర్ఖత్వమే అవుతుందని పర్యావరణవేత్తలు చెప్తున్నారు. ఆ కేంద్రం నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావం వల్ల దాదాపు 258 రకాల పక్షి జాతులు, జింకలు, దుప్పిలు, అడవి పందులతో పాటు లక్షల కోట్ల విలువైన అటవీ సంపద నాశనమవుతుందని హెచ్చరిస్తున్నారు.

మూసీని, అటవీ సంపదను కాపాడుకోవాలి

మూసీ నీటితో హైదరాబాద్ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు గతంలో గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాలను నిర్మించారు. నీరు ప్రవహించే ప్రదేశాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని నిజాం కాలం నుంచే ఆంక్షలు ఉన్నాయి. రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడూ అవే నిబంధనలు కొనసాగాయి. అందుకే అక్కడ పరిశ్రమలు ఏర్పాటు కాలేదు. దామగుండం అడవుల్లో వందల రకాల ఔషధ మొక్కలు ఉన్నాయి. అక్కడ రాడార్ కేంద్రం ఏర్పాటును మానుకోవాలి.

– శుభప్రద్ పటేల్,
రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, వికారాబాద్

మానవ మనుగడకే ముప్పు

పచ్చని ప్రకృతిని, స్వచ్ఛమైన వాతావరణాన్ని నాశనం చేసుకోరాదు. దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు వల్ల ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అనేక రోగాలు వస్తాయి. అక్కడ మానవ మనుగడే ప్రశ్నార్థంగా మారుతుంది. ఏటా అనంతగిరికి ఎన్నో రకాల పక్షలు వలస వస్తాయి. రాడార్ కేంద్రం నుంచి వెలువడే రేడియేషన్‌తో ఆ పక్షులన్నీ అంతరించిపోవడం ఖాయం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అడవులను, ఈ ప్రాంత ప్రజలను రక్షించింది.

– బైండ్ల విజయ్‌కుమార్,
జడ్పీ మాజీ వైస్ చైర్మన్, వికారాబాద్

మెడపై కత్తి పెట్టినా ఆ భూములను ఇవ్వలేదు..

గంగానది పుట్టిన గంగోత్రి వద్ద 150 కిలోమీటర్లు ఎకో సెన్సిటివ్ జోన్ అంట. మరీ మూసీ నదికి కనీసం 10 కి.మీ. మేర కూడా ఎకో సెన్సిటివ్ జోన్ లేదా? రాడార్ కేంద్రం ఏర్పాటుకు 2017లో జీవో ఇచ్చినం. కానీ, ఆ రాడార్ స్టేషన్ వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతుందని పర్యావరణవేత్తలు చెప్పడంతో 2024 వరకూ ఆ భూములను అప్పగించలేదు. కేంద్ర ప్రభుత్వం మా మెడ మీద కత్తి పెట్టినా ఆ భూముల అప్పగింతను పెండింగ్‌లో పెట్టాం. అమెరికా, బ్రిటన్ లాంటి దేశాలు వద్దనుకున్న టెక్నాలజీని మనం ఎందుకు వినియోగించాలని శాస్త్రవేత్తలు ప్రశ్నిస్తున్నారు. జనావాసాలు లేనిచోట రాడార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్తున్నారు. మేం పర్యావరణం కోసం పనిచేశాం కాబట్టే ఆ జీవో అమలును నిలిపివేశాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నదిని పురిట్లోనే ఆగం చేసి కింద మాత్రం మంచి చేస్తామంటే ఎవరు నమ్ముతారు? మూసీ సుందరీకరణ చేపడతామంటున్న చోటే 12 లక్షల చెట్లు నరికివేసి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఎలా న్యాయం చేస్తారు?

- కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

గంగానదికి ఉన్న ఆంక్షలు మూసీకి వర్తించవా?

గంగానది పరిసర ప్రాంతాల్లో 150 కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి పరిశ్రమలు, నిర్మాణాలు చేపట్టవద్దన్న ఆంక్షలు ఉన్నాయి. ఆ ఆంక్షలను మూసి నదికి ఎందుకు వర్తింప జేయడం లేదు? అనంతగిరి, దామగుండం అడవుల్లో ఎన్నో రకాల ఔషధ మొక్కలతోపాటు వందల రకాల జంతువులు, పక్షులు నివసిస్తున్నాయి. రాడార్ కేంద్రం ఏర్పాటుతో అవన్నీ నాశనమవుతాయి. దీన్ని దృష్టిలో పెట్టుకునే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భూములను అప్పగించలేదు. దామగుండంలో శ్రీరాముడు ఏర్పాటు చేసిన ఆలయానికి రాడార్ కేంద్రంతో ముప్పు ఉందని తెలిసినా బీజేపీ నాయకులు నోరు మెదపడంలేదు.

– చైతన్య కిరణ్,
బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, వికారాబాద్

హైదరాబాద్‌లో కూల్చుడెందుకు? వికారాబాద్‌లో నరుకుడెందుకు?

వికారాబాద్ అడవులు హైదరాబాద్‌కు ఆక్సిజన్ సిలిండర్‌లా ఉన్నాయి. పర్యావరణాన్ని కాపాడే ఆ అడవులను నాశనం చేయడం, సుందరీకరణ పేరుతో మూసీ జన్మస్థలాన్ని నామరూపాలు లేకుండా చేయడం సరికాదు. హైదరాబాద్‌లో కూల్చుడెందుకు? వికారాబాద్‌లో నరుకుడెందుకు? భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్‌లో నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలు చేపడుతున్నామని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి దామగుండం అటవీ గ్రామల్లోని ప్రజల భవిష్యత్తు కనిపించట్లేదా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం ఏర్పాటుపై ఇప్పటికైనా పునరాలోచన చెయ్యాలి.

– వై గీత, ప్రగతిశీల మహిళా సంఘం
(పీవోడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి

సచివాలయంలో బిల్డర్స్‌తో జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్

నిర్మాణరంగం సత్యనాశ్

మొదటిపేజీ తరువాయి...

క్రెడాయ్‌కి మంచి పేరుండేది. హైదరాబాద్ రియల్‌ఎస్టేట్‌పై సానుకూలత ఉండేది. ఇప్పుడంతా నెగటివ్‌గా మారిపోయింది. మమ్మల్ని దొంగల్లా చిత్రీకరిస్తున్నారు. ఇదేం పద్ధతి..?' అంటూ సుమారు 30 మంది ప్రముఖ రియల